పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు

● ప్రతీ రోజు 100 మందికి పైగా ఓపీ వైద్య సేవలు అందిస్తున్నాం

● వైద్యాధికారి మౌనిక



మూసాపేట పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ మౌనిక

ఇంటర్వ్యూ

కూకట్‌పల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): చలికాలంలో వైరస్‌లు సోకకుండా ఉండాలంటే మందస్తు జాగ్రత్తలు అందరూ తప్పక తీసుకోవాలి. కూకట్‌పల్లి, మూసాపేట పరిధిలో వీధి శునకాల దాడికి గురైనవారు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తప్పక వైద్య చికిత్సలు చేసుకోవాలని, వాటికి కావాలసిన అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని మూసాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మౌనిక తెలిపారు. సోమవారం ఆంధ్రజ్యోతి చేసిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలు ఆమె వెల్లడించారు.

కుక్కలు, విషసర్పాలు కాటేస్తే వాటికి మందులు అందుబాటులో ఉన్నాయా?

కుక్కల దాడిలో గాయపడిన వారికి ప్రభుత్వ పీహెచ్‌సీలో వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి. విషసర్పాలు కాటేసిన వాటికి కూడా మా వద్ద వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలి

ప్రతీరోజు ఎంతమందికి ఓపీ సేవలు అందిస్తు న్నారు?

ప్రతీ రోజు సమారు 80 నుంచి 100 మంది వరకు రోగులు వస్తుంటారు. సోమవారం, శుక్రవారం 100కు పైగా అవుట్ పెషెంట్లు వచ్చి వైద్య పరీక్షలు చేసుకుంటారు.

చిన్న పిల్లలకు కావాల్సిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయా?

ప్రతి బుధవారం, శనివారం చిన్న పిల్లలకు కావాలసిన అన్ని వ్యాక్సిన్లు ఇస్తున్నాం. మరో 4 బస్తీ దవఖానాలో కూడా వైద్య పరీక్షలతో పాటు కావాలసిన వ్యాక్సిన్లు ప్రజలకు అందిస్తున్నాం.

ప్రజలకు మీరిచ్చే సలహాలు సూచనలు ఏంటీ?

వైద్యఆరోగ్యశాఖ ఇచ్చిన సలహాలు సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలి. రకరకాల వైరస్‌ల నుంచి కాపాడుకోడానికి చేతులు సబ్బుతో కనీసం 20 సెకండ్లపాటు కడుక్కోవాలి. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ ధరించడం అలవాటు చేసుకోవాలి. శ్వాసతీసుకోవడంలో ఏలాంటి ఇబ్బందులు ఎదురైన వెంటనే దగ్గరలో ఉన్న పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు చేయించుకోవాలి. వైద్యులు ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలి.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరిపడా సిబ్బంది ఉన్నారా?

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే మా లక్ష్యం. ఏఎన్ఎమ్‌లు. ఆశాలు. డీఈవో, ఫార్మసిస్ట్ మెత్తం 30 మంది వరకు మా పీహెచ్‌సీ పరిధిలో పనిచేస్తున్నారు.

ప్రతిరోజు ఎలాంటి రోగులు ఎక్కువగా వస్తుంటారు?

వైరల్ ఫీవర్‌తో బాదపడేవారు, కడుపునొప్పి, తలనొప్పి, వంటినొప్పులతో బాదపడేవారు వస్తుంటారు. ముఖ్యంగా బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా పరీక్షలు చేయించుకుంటారు. వారికి సంబందించిన మందులు మా వద్ద ఎప్పుడు అందుబాటులో ఉంటాయి.

పీహెచ్‌సీ పని వేళలు ఏవిధంగా ఉన్నాయి?

ప్రతీ రోజు ఉదయం 9 నుంచి 4 గంటల వరకు వైద్యసేవలు అందిస్తాం. వీటితో పాటు అప్పుడప్పుడు బస్తీదవఖాలు పరిశీలిస్తాం. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటాం.

రక్త పరీక్షలు పీహెచ్‌సీలో చేస్తున్నారా?

పీహెచ్‌సీలలో అన్ని రకాల రక్త పరీక్షలు చేస్తున్నాం. మందులు కూడా ఇస్తున్నాం. వ్యాక్సిన్లు, మందులు వంటి వాటికి ఏలాంటి కొరతలేదు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నాం.

సంక్రాంతికి ఊరెళ్లేదెట్లా?

● బస్సులు, రైళ్లలో టికెట్స్ నిల్





ఊర్లకు వెళ్లేవారితో కిటకిటలాడుతున్న బస్టాండ్లు (ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా సంక్రాంతికి సొంతూరులో సంబరాలు చేసుకునేందుకు ఆసక్తి కనబరుస్తారు. కోళ్ల పందేలు, ఎద్దుల పందేలు, ముగ్గుల పోటీలతో ఊరు ఊరంతా వారం రోజుల పాటు సందడే సందడి నెలకొనేది ఇప్పుడే. అందుకే మిగతా పండుగలకు వాయిదాలు వేసుకున్నా ఈ సారి సంక్రాంతికి మాత్రం సొంతూరు వెళ్లేందుకు చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావని చెప్పవచ్చు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులు, రైళ్లలో సీట్లన్నీ ఫుల్ అయిపోయాయి.

కత్తిమీద సామే!

కూకట్‌పల్లి ప్రాంతంలో ఎక్కువ మంది ఏపీ మూలాలు ఉన్నవారే కావడంతో ఇక్కడ ఏ ఇద్దరు కలిసినా ఈ సారి సంక్రాంతికి ఊరు ఎలా వెళ్తున్నారనేది చర్చించుకుంటున్నారు. వైజాగ్, శ్రీకాకుళం, విజయనరం, రాజమండ్రి, మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో ఉండే వారు రైళ్లలో, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, రాయలసీమ జిల్లాలకు వెళ్లే వారు ఆర్టీసీ బస్సుల్లో ఎంక్వైరీలు చేస్తున్నారు. ఇప్పటికే ఈనెల 12, 13 తేదీల్లో సీట్లన్నీ ఫుల్ అయినట్లు చూపిస్తుండటంతో నిరుత్సాహంతో వెనుతిరుగుతున్నారు. ఇప్పుడిప్పుడే చాలా మంది ఆయా ప్రాంతాలకు సొంత వాహనాల్లో రాకపోకలు సాగిస్తున్నా టికెట్లు లేని పరిస్థితి గురించి చెబుతూనే మీకు అభ్యంతరం లేదంటే మేమూ మీతో వస్తాం అంటూ సొంత కార్లు ఉన్న వారిని అడుగుతున్నారు. కానీ ఒకరు, ఇద్దరు అయితే ఇబ్బంది లేదంటూనే ఈ సారి మేము కూడా కుటుంబంతో వెళ్తున్నాం కాబట్టి మా కారులో ప్లేస్ లేదని కాస్త సున్నితంగానే చెబుతూ ఉండటంతో ఏం చేయాలో అర్థం కావడం లేదని కేపీహెచ్‌బీలో నివాసం ఉంటున్న పలువురు చర్చించుకుంటున్నారు. విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు కావడంతో ఈనెల 10వ తేదీ నుంచి అంటే రెండు రోజులు ముందుగానే పిల్లలకు సెలవు పెట్టి కుటుంబ సభ్యులను సొంతూర్లకు పంపించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఒకటే రోజు అంటే అప్పుడు సీట్లు దొరక్క, ఎవరినైనా అడిగినా ఒకరు, ఇద్దరు అంటే ఒకే కుటుంబం అంతా వస్తాం అంటే ఇబ్బంది కాబట్టి భార్య, పిల్లలను ముందుగానే పంపించే పనిలో నిమగ్నమవుతున్నారు. పండుగ రోజు నాటికి ఎలాగోలా నేనూ వస్తానంటూ ముందుగానే ప్రిపేర్ చేస్తున్నారు.

కుటుంబంతో కలిసి అయితే కష్టం కానీ సింగిల్ అయితే ఎలాగైనా కాస్త అధిక ధర వెచ్చించి ట్రావెల్స్‌లోనైనా సీటు సంపాదించవచ్చు. కౌంటర్ల వద్దకు వెళ్లకుండానే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఎవరైనా క్యాన్సిల్ చేసుకున్నా స్పెషల్ బస్సులు పెట్టినా వెంటనే టికెట్లు బుకింగ్ చేసుకోవడం వల్ల ఇబ్బంది లేకుండా జర్నీ చేయవచ్చు. ఏపీ, తెలంగాణ ఆర్టీసీ బస్సులతో పాటు ట్రావెల్స్ బస్సులు ప్రత్యేకంగా పండక్కు నడుపుతున్న విషయం తెలిసిందే. ట్రైన్స్‌లో కూడా తత్కాల్ ద్వారా టికెట్స్ బుకింగ్స్ చేసుకునే వెసులుబాటు ఉంది. నిజంగా ఊరు వెళ్లాలి అనకుంటే మాత్రం మార్గాలు ఎన్నో ఉన్నాయని చెప్పవచ్చు.

కలిసి వెళ్తే ప్రయోజనమే..

అందరూ ఒకటే రోజు వెళ్లడం అయ్యే పని కాదు. ఉద్యోగాలు, వ్యాపారాల నేపథ్యంలో పిల్లలకు సెలవుల ఇచ్చారు కదా అని తల్లిదండ్రులు వెంటనే వెళ్లలేని పరిస్థితి ఉంది. ఒకే ఊరుకు చెందిన వారు పదుల సంఖ్యలో ఉన్నప్పుడు కలిసి పండక్కు ఊరు వెళితే ఇరు కుటుంబాల మధ్య సత్సంబంధాలు మరింత బలపడతాయని చెప్పవచ్చు. కారులేని పక్షంలో ఊరికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్న వారి స్నేహితులు, సహోద్యోగుల కార్లను తీసుకెళ్లవచ్చు. దీంతో టికెట్స్ లేవన్న ఆలోచనే రాదు. ఇంకెందుకు ఆలస్యం పక్కాగా ప్లాన్ చేసుకొని సొంత గ్రామంలో సంక్రాంతి వేడుకలు జరుపుకుంటారని ఆశిద్దాం.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ అధికారి

నేషనల్ రోడ్ సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన

బాలానగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): నేషనల్ రోడ్ సేఫ్టీ మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫిరోజ్‌గూడ ఎస్ఎస్‌కేకే స్కూల్‌లో సోమవారం నిర్వహించారు. బాలానగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనలో ట్రాఫిక్ రూల్స్, సిగ్నల్ జంప్, డ్రంకెన్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ వంటి వాటితో జరిగే అనర్థాలు, దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వివరించారు.

కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి

మియాపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కాలనీలో సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మియాపూర్ ఏఎస్ రాజునగర్, కేకే ఎన్‌క్లేవ్ కాలనీల అసోసియేషన్ సభ్యులు సోమవారం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఏఎస్‌రాజునగర్, కేకేఎన్‌క్లేవ్ కాలనీల అసోసియేషన్ సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారులు, ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరలోనే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎస్‌రాజునగర్ కాలనీ వాసులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసరావు, వర్మ, ప్రసన్న, నాగరాజు, శివ, విశ్వనాథరాజు, శరత్‌చంద్ర, వెంకట్‌నాయుడు పాల్గొన్నారు.



సఫ్దర్‌నగర్‌లో సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న సబీహా బేగం

సీసీ రోడ్డు పనుల పరిశీలన

అల్లాపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ సఫ్దర్ నగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ సబీహ బేగం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలంటూ అధికారులను, గుత్తేదారును కోరారు. కార్యక్రమంలో సఫ్దర్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, సయద్ రియాజ్ పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

బాలానగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా బాలానగర్ సగర సంఘం క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే సగర సంఘం ఎల్లప్పుడూ తనకు అండగా నిలిచారని, వారికి ఎలాంటి అవసరం వచ్చానా అండగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో లోకేష్, జానకిరాం, రవి, గిరి సాగర్, చాజు, అర్జున్, గుంటి కృష్ణ, పూజ, లావణ్య పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.23, బెండకాయ రూ.38, పచ్చి మిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.30, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.15, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.35, గోబి పువ్వు రూ.25, దొండకాయ రూ.47, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.35, క్యాంప్సికం రూ.43, ఆలుగడ్డ రూ.25, కీర రూ.28, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.18, కంద రూ.45, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.44, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-10, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.40, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.100, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.50, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.20, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): వసంతనగర్, బాలాజీనగర్ విద్యుత్ సెక్షన్ల పరిధిలో మంగళవారం సబ్‌స్టేషన్ మెయింటనెన్స్, చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో పలుప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈలు వాణి, భీమాలింగప్ప తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆంజనేయనగర్, జనతానగర్, ఎస్‌పీ నగర్, జేపీ నగర్, గూడ్‌షెడ్, మాల బస్తీ, హబీబ్‌నగర్, రెయిన్‌బో విష్టా, మెజిస్టిక్ హిల్స్, సైబర్‌సిటీ, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గోకుల్‌ప్లాట్స్ వెంకటరమణ కాలనీ, సాయి హిల్స్, ప్రజయ్ మెగాపోలిస్, గోపాల్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

నేడు రమ్యగ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని రమ్యగ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు తెలిపారు. రమ్యగ్రౌండ్ మిత్రబృందం సౌజన్యంతో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ముగ్గుల పోటీలు ఉంటాయన్నారు. మొదటి ఐదుగురు విజేతలకు నగదుతో పాటు ముగ్గు వేసిన ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు.

జోనల్ కార్యాలయంలో ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 15 మంది నుంచి ఫిర్యాదులు అందాయి. అన్నీ టౌన్‌ప్లానింగ్‌కు సంబంధించినవే కావడం గమనార్హం. సర్కిళ్ల పరిధిలో ఎన్నిసార్లు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తున్నా ఫలితం లేకపోవడంతో జోనల్ కమిషనర్‌కు నివేదించేందుకు ప్రజలు క్యూ కడుతున్నారు. ఇక్కడకు వచ్చిన వాటిని కూడా మళ్లీ సంబంధిత సర్కిల్స్‌కు పంపిస్తున్నా ఆశించిన ఫలితాలు ఉండటం లేదని అసోసియేషన్ల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వాపోతున్నారు. నామ్‌కే వాస్తే కాకుండా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే ప్రజావాణికి అర్థం ఏమిటి? అని చర్చించుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, కామన్ ఏరియాల్లో షెడ్లు, రోడ్డు ఆక్రమణలతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బదులు పడుతున్నా ప్రజావాణికి వచ్చే వాటిలో సగం మేర కూడా పరిష్కారం కావడం లేదని ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

క్రీడలతో జీవితనైపుణ్యాల అభివృద్ధి

మియాపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సోమవారం తాండ్రకుమార్ మెమోరియల్ టోర్నమెంట్‌ను మియాపూర్ ఏసీపీ నరసింహారావు, ఇన్‌స్పెక్టర్ పాలవెల్లి, హైకోర్టు ఏజీపీ, కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తాండ్ర రమేష్ ముఖ్యఅతిథులుగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు ఆడటం వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఇంతే కాకుండా జీవిత నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేస్తాయని తెలిపారు. క్రీడాకారుల స్ఫూర్తి జీవితంలో వివిధ దశలను సునాయాసంగా ఎదుర్కోవడానికి, డ్రగ్స్, ఆత్మహత్యలు వంటి చెడు అలవాట్లను నివారించడానికి దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎఐఎఫ్‌డీవై రాష్ట్ర కార్యదర్శి వనం సుధాకర్, ఎఐఎఫ్‌డీవై రాష్ట్ర నాయకులు ఇస్లావత్ దశరథ్‌నాయక్, నాయకులు పల్లె మురళి, కన్వీనర్ శ్రీకాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు.



గచ్చిబౌలి జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన కళాఖండాలను ప్రారంభిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జడ్సీ ఉపేందర్‌రెడ్డి (ఫైల్)

ఐటీ కారిడార్‌లో..

కళాఖండాలు

పచ్చదనం, విద్యుత్ దీపాల అలంకరణ మధ్య శోభాయమానంగా కూడళ్లు



గచ్చిబౌలి ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాల రోడ్డు



గచ్చిబౌలి స్టేడియం వద్ద ఆకట్టుకునేలా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్‌కు సంబంధించిన బొమ్మలు

రాయదుర్గం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం ఐటీ కారిడార్‌లోని పలు కూడళ్లలో జీహెచ్ఎంసీ వివిధ కళారూపాలతో తీర్చిదిద్దింది. వీటిని ఇటీవలే మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. గచ్చిబౌలి స్టేడియం జంక్షన్, కాజాగూడ జంక్షన్, బయోడైవర్సిటీ జంక్షన్‌తో పాటు పలు కూడళ్లలో పచ్చదనంతో ప్రజలను ఆకట్టుకునేలా వివిధ కళారూపాలు, జంతువుల బొమ్మలతో అందంగా తీర్చిదిద్దారు. ఇక్కడ కాసేపు సేదతీరేందుకు బెంచీలను సైతం ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో రంగురంగు విద్యుత్ దీపాల వెలుగులో ఈ కళాఖండాలు అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి.



వివిధ రకాల పక్షులు జంతువుల చిత్రాలు



కళాశాల రోడ్డులో రాళ్లపై వివిధ రకాల జంతువుల చిత్రాలు



కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను కలిసి వినతిపత్రం అందించిన మియాపూర్, కేకే ఎన్‌క్లేవ్ కాలనీల అసోసియేషన్ సభ్యులు

కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి

మియాపూర్, జనవరి6(ఆంధ్రజ్యోతి): కాలనీలో సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మియాపూర్ ఏఎస్ రాజునగర్, కేకే ఎన్‌క్లేవ్ కాలనీల అసోసియేషన్ సభ్యులు సోమవారం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఏఎస్‌రాజునగర్, కేకేఎన్‌క్లేవ్ కాలనీల అసోసియేషన్ సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారులు, ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరలోనే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు అన్నిరకాల మౌలిక వసతులు కల్పించి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎస్‌రాజునగర్ కాలనీ వాసులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసరావు, వర్మ, ప్రసన్న, నాగరాజు, శివ, విశ్వనాథరాజు, బలరాం, కేకే ఎన్‌క్లేవ్ అసోసియేషన్ సభ్యులు రవి, ప్రసాదరాజు, శ్రీధర్, సోమనాథ్‌దాస్, దుర్గాప్రసాద్, అశ్విని కుమార్, శరత్‌చంద్ర, వెంకట్‌నాయుడు, శ్రీరామ్, ఫణి, ప్రసాద్, నవీన్‌కుమార్, నాగరాజు పాల్గొన్నారు.



క్రీడాకారులతో మాట్లాడుతున్న ఏసీపీ నరసింహారావు

క్రీడలతో జీవిత నైపుణ్యాల అభివృద్ధి

మియాపూర్, జనవరి6(ఆంధ్రజ్యోతి): చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సోమవారం తాండ్రకుమార్ మెమోరియల్ టోర్నమెంట్‌ను మియాపూర్ ఏసీపీ నరసింహారావు, ఇన్‌స్పెక్టర్ పాలవెల్లి, హైకోర్టు ఏజీపీ, కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తాండ్ర రమేష్ ముఖ్యఅతిథులుగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు ఆడటం వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఇంతే కాకుండా జీవిత నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేస్తాయని తెలిపారు. క్రీడాకారుల స్ఫూర్తి జీవితంలో వివిధ దశలను సునాయాసంగా ఎదుర్కోవడానికి, డ్రగ్స్, ఆత్మహత్యలు వంటి చెడు అలవాట్లను నివారించడానికి దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎఐఎఫ్‌డీవై రాష్ట్ర కార్యదర్శి వనం సుధాకర్, ఎఐఎఫ్‌డీవై రాష్ట్ర నాయకులు ఇస్లావత్ దశరథ్‌నాయక్, నాయకులు పల్లె మురళి, కన్వీనర్ శ్రీకాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న రవికుమార్‌యాదవ్

మాజీ ఎమ్మెల్యే, కార్పొరేటర్‌కు శుభాకాంక్షల వెల్లువ

గచ్చిబౌలి, జనవరి6(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే ఎం.భిక్షపతియాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం ఆయన కుమారుడు, బీజేపీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొండాపూర్ మసీద్‌బండ కార్యాలయంలో నాయకులు తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్‌లు కట్ చేయించారు. గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి భిక్షపతియాదవ్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ జన్మదినం కూడా కావడంతో భిక్షపతియాదవ్ గంగాధర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి, శేరిలింగంపల్లి అభివృద్ధికి భిక్షపతియాదవ్ ఎంతో కృషిచేశారని ఆయన చూపిన మార్గంలో తాను నడుస్తున్నానన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కందివాగు లీకేజీ మరమ్మతులు పూర్తి

నీటి సరఫరా పునరుద్ధరణ ● రికార్డు స్థాయిలో 12 గంటల్లోనే

హైదరాబాద్ సిటీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మహా నగరానికి తాగునీరు సరఫరా చేసే మంజీ రా వాటర్ సప్లై స్కీమ్ ఫేజ్-1లో కలబ్‌గూర్ నుంచి లింగంపల్లి వరకు గల పీఎస్సీ ఎంఎస్ పైపులైనుకు ఏర్పడ్డ లీకేజీలకు 5 ప్రాంతాల్లో మరమ్మతులను జలమండలి అధికారులు పూర్తిచేశారు. కందివాగు, ఇస్నాపూర్, బీరంగూడ, అశోక్‌నగర్, బీహెచ్‌ఈఎల్ మెయిన్ గేట్, హుడా కాలనీ చందానగర్ ప్రాంతాల్లో రిపేర్లు పూర్తయ్యాయి. ఈ పనులు చేపట్టడానికి మైక్రో లెవెల్ ప్లానింగ్ అమలు చేశారు. తగిన యంత్రాలు, కార్మికుల సాయంతో జలమండలి అధికారులు, సిబ్బంది రికార్డు స్థాయిలో 12 గంటల్లో పూర్తిచేశారు. కలబ్‌గూర్ నుంచి 'రా వాటర్' కూడా సరఫరా చేయడం ప్రారంభించారు. రాజంపేట్‌లో ఫిల్టరేషన్ తర్వాత అర్ధరాత్రి 2 గంటల సమయంలో పటాన్‌చెరుకు.. అక్కడి నుంచి షట్‌డౌన్ నిర్ణయించిన సమ యం కంటే ముందే.. తెల్లవారుజామున 4 గంటల సమయంలో లింగంపల్లికి సరఫరా చేస్తారు. లీకేజీ మరమ్మతులు రికార్డు స్థాయిలో 12 గంటల్లో పూర్తి చేసి, సరఫరా పునరుద్ధరించిన అధికారులు, సిబ్బందిని ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాగే కష్టపడి పనిచేయాలని సూచించారు.



మరమ్మతులు చేస్తున్న జలమండలి సిబ్బంది

సీసీ రోడ్డు పనుల పరిశీలన

అల్లాపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ సఫ్దర్ నగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ సబీహా బేగం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలంటూ అధికారులను, గుత్తేదారును కోరారు. కార్యక్రమంలో సఫ్దర్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, సయద్ రియాజ్ పాల్గొన్నారు.



గచ్చిబౌలి జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన కళాఖండాలను ప్రారంభిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి (ఫైల్)

ఐటీ కారిడార్‌లో.. కళాఖండాలు

పచ్చదనం, విద్యుత్ దీపాల అలంకరణ మధ్య శోభాయమానంగా కూడళ్లు



గచ్చిబౌలి ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాల రోడ్డు



గచ్చిబౌలి స్టేడియం వద్ద ఆకట్టుకునేలా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్‌కు సంబంధించిన బొమ్మలు

రాయదుర్గం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం ఐటీ కారిడార్‌లోని పలు కూడళ్లలో జీహెచ్ఎంసీ వివిధ కళారూపాలతో తీర్చిదిద్దింది. వీటిని ఇటీవలే మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. గచ్చిబౌలి స్టేడియం జంక్షన్, కాజాగూడ జంక్షన్, బయోడైవర్సిటీ జంక్షన్‌తో పాటు పలు కూడళ్లలో పచ్చదనంతో ప్రజలను ఆకట్టుకునేలా వివిధ కళారూపాలు, జంతువుల బొమ్మలతో అందంగా తీర్చిదిద్దారు. ఇక్కడ కాసేపు సేదతీరేందుకు బెంచీలను సైతం ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో రంగురంగు విద్యుత్ దీపాల వెలుగులో ఈ కళాఖండాలు అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి.



వివిధ రకాల పక్షులు జంతువుల చిత్రాలు



కళాశాల రోడ్డులో రాళ్లపై వివిధ రకాల జంతువుల చిత్రాలు

అనవసర సిజేరియన్లు వద్దు

- వైద్యులు, కుటుంబ సభ్యులు ఆలోచించాలి
- భర్తల అండతో సాధారణ ప్రసవాలు సులువు
- మామ్ టు బి కార్నివాల్-2025 కార్యక్రమంలో కిమ్స్ గైనకాలజిస్టులు



గచ్చిబౌలి కిమ్స్ కడల్స్‌లో జరిగిన మామ్ టు బి కార్నివాల్-2025 కార్యక్రమంలో పాల్గొన్న గైనకాలజిస్టులు, గర్భిణులు, వారి భర్తలు

హైదరాబాద్ సిటీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అవసరం ఉన్నా, లేకపోయినా సిజేరియన్లు చేసేస్తున్నారు. ఇందులో అటు వైద్యుల పాత్ర, ఇటు గర్భిణుల భర్తలు, కుటుంబ సభ్యుల పాత్ర కూడా ఉంటుందని గైనకాలజిస్టులు, హైరిస్క్ ప్రెగ్నెన్సీ నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. గచ్చిబౌలిలోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో మామ్ టు బి కార్నివాల్-2025 అనే కార్యక్రమం నిర్వహించారు. దాదాపు ఆరు నెలల గర్భం ఉన్న 60 మంది మహిళలు, వారి భర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గైనకాలజిస్టు డా.డి.ఎస్. నిఖితారెడ్డి, డా.కావ్యప్రియ, వజ్రాల డా.సాహితీ బల్మూరి మాట్లాడారు. నొప్పులు భరించలేరన్న భయంతోనో, లోపల బిడ్డ నలిగిపోతుందన్న ఆందోళనతోనో ఎందుకొచ్చిన ఇబ్బందని కొందరు సిజేరియన్ చేయాలని అడుగుతున్నారని వివరించారు. మరికొందరైతే ఫలానా ముహూర్తానికే తమ బిడ్డ పుట్టాలని కోరుకుంటూ, ఆ సమయానికి పుట్టేలా సిజేరియన్ చేయమని కోరుతున్నారని వివరించారు. మహిళ ఆరోగ్యం దృష్ట్యా చూసినా, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం దృష్ట్యా చూసినా సాధారణ ప్రసవమే మంచిదన్నారు. ఒకవేళ లోపల బిడ్డ అడ్డం తిరిగినా, వేరే వైద్యపరమైన ఇబ్బందులు ఏమైనా ఉన్నా అప్పటికప్పుడు తామే నిర్ణయం తీసుకుని సిజేరియన్ చేస్తామని, వైద్యపరమైన సమస్యలేమీ లేనంతవరకు సాధారణ ప్రసవమే మంచిదని వైద్యులు సూచించారు.

గర్భిణులకు భర్తల సాయం కూడా చాలా అవసరమని, మహిళలు గర్భం దాల్చినప్పటినుంచి ప్రసవం, ఆ తర్వాత కూడా భర్త సహాయ సహకారాలు ముఖ్యమన్నారు. గర్భిణులును అనుక్షణం కనిపెట్టుకుని ఉండడంతో పాటు వారికి అన్నిరకాలుగా మద్దతుగా నిలవాలని, వారిలో వచ్చే మార్పులను జాగ్రత్తగా గమనించుకుంటూ అవసరమైనప్పుడు వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పోషకాహారం, చేయాల్సిన వ్యాయామాలు, పిల్లలకు పాలు పట్టే నైపుణ్యాల గురించి వివరించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, జనవరి6(ఆంధ్రజ్యోతి): హెచ్ఎంటీహిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. భాగ్యనగర్, భాగ్యనగర్ ఫేజ్-2. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జలవాయు విహార్, ప్రగతినగర్ రోడ్, హెచ్ఎంటీ హిల్స్‌లో విద్యుత్ ఉండదన్నారు.

ఆల్విన్‌కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు మాధవరం కాలనీ, కమల ప్రసన్ననగర్, నాగార్జునస్కూల్, శిశువిద్యామందిర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు.



విజయ్‌కుమార్‌కు అవార్డు అందజేస్తున్న లయన్ ఇంటర్‌నేషనల్ డైరెక్టర్ బాబురావు

ఉత్తమ లయన్ జోన్‌చైర్మన్‌గా కొండ విజయ్‌కుమార్

మియాపూర్, జనవరి6 (ఆంధ్రజ్యోతి): లయన్స్‌క్లబ్ ఉత్తమ జోన్ చైర్మన్‌గా చందానగర్‌కు చెందిన కొండ విజయ్‌కుమార్ ఎంపికయ్యారు, లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్‌గా ఆరునెలల క్రితం బాధ్యతలు స్వీకరించిన విజయ్ తన జోన్ పరిధిలోని క్లబ్‌లతో పాటు క్లబ్‌సభ్యులు సేవా కార్యక్రమాలతో పాటు లయన్స్ సేవలను మరింత విస్తృతం చేయడానికి కృషిచేశారు. ఆయన కృషికి అవార్డు అందించినట్లు లయన్స్ రీజియన్ చైర్మన్ కరుణాకర్‌గౌడ్ తెలిపారు. లయన్ ఇంటర్‌నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు అవార్డును అందజేశారు.

నేడు రమ్యగ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని రమ్యగ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు తెలిపారు. రమ్యగ్రౌండ్ మిత్రబృందం సౌజన్యంతో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ముగ్గుల పోటీలు ఉంటాయన్నారు. మొదటి ఐదుగురు విజేతలకు నగదుతో పాటు ముగ్గు వేసిన ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు.

కొండాపూర్‌లో నాలా విస్తీర్ణం పనుల వేగం పెంచాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

- రూ.25.41 కోట్ల అంచనా పనులు
- అధికారులతో ఎమ్మెల్యే ఆరెకపూడి సమీక్ష సమావేశం

హైదర్‌నగర్, జనవరి6(ఆంధ్రజ్యోతి): నాలా విస్తీర్ణ పనులపై ఎస్ఎన్‌డీపీ విభాగం ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సోమవారం వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని గఫూర్‌నగర్ కాలనీ జంక్షన్ నుండి దుర్గం చెరువు వరకు, సైబర్‌హిల్స్‌నుండి జనార్దన్‌హిల్స్ వరకు రూ.25.41 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టబోయే నాలా విస్తీర్ణ పనులపై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, సైబర్‌హిల్స్ నుండి వయా జనార్దన్ హిల్స్ యూరో కిడర్స్ స్కూల్ వరకు రూ.13.86 కోట్ల నాలా విస్తీర్ణ పనులు, గఫూర్‌నగర్ జంక్షన్ నుంచి దుర్గం చెరువు వరకు రూ.11.55 కోట్లతో ఆర్‌సీసీ బాక్సు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పనుల్లో వేగం పెంచాలని, యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

వర్షం పడినప్పుడల్లా వరదనీరు కాలనీలను ముంచెత్తుతోందని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపడతామన్నారు. భవిష్యత్‌లో వరద సమస్య మళ్లీ పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, నాలా విస్తీర్ణం, ఆర్‌సీసీ బాక్స్‌డ్రైన్ నిర్మాణం వలన ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. పనులు జరిగే సమయంలో ఇబ్బందులు ఎదురయితే పరిష్కరిస్తామని, తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎన్‌డీపీ అధికారులు ఈఈ సత్యనారాయణ, డీఈ శశిధర్, ఏఈ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి వినతి పత్రం

కొండాపూర్ డివిజన్ శ్రీరాంనగర్ కాలనీ వాసులు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సోమవారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని కలిసి వినతి పత్రం అందజేశారు. కాలనీలో అసంపూర్తిగా ఉన్న రోడ్లు, మంచినీటి వ్యవస్థ, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలు పరిశీలిస్తామని, అన్ని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని, అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాంద్ పాషా, శ్రీరాంనగర్ కాలనీ అధ్యక్షుడు శివకుమార్, విజయ్‌కుమార్ రెడ్డి, టీవీ రమణ, ప్రసాదరావు, శ్రీనివాస్, తిరుపతి, టీవీ నారాయణ, ధనుంజయ్, ఈశ్వరయ్య, నర్సింహారెడ్డి, రహమాన్, పాత్రుడు రంగనాయకులు, రత్నరాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీకి సమస్యలు వివరిస్తున్న శ్రీరాంనగర్ వాసులు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ అధికారి

నేషనల్ రోడ్ సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన

బాలనగర్, జనవరి6 (ఆంధ్రజ్యోతి): నేషనల్ రోడ్ సేఫ్టీ మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫిరోజ్‌గూడ ఎస్ఎస్‌కేకే స్కూల్‌లో సోమవారం నిర్వహించారు. బాలనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ రూల్స్, సిగ్నల్ జంప్, డ్రంకెన్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ వంటి వాటితో జరిగే అనర్థాలు, దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వివరించారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక సర్వే పారదర్శకంగా ఉండాలి

కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్

కుత్బుల్లాపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు స్థానికంగా ఉన్న రిసోర్స్ పర్సన్స్, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు ఇతర సిబ్బందితో సర్వే చేయించనున్నారు. ఇందులో భాగంగా సర్వే చేయడం ఎలా..? ఎలా ముందుకెళ్లాలనే విషయంపై సోమవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో హౌజింగ్ ఎస్ఈ బాలకృష్ణ, డీఈ రామకృష్ణలతో ఉప కమిషనర్ నర్సింహ శిక్షణ తరగతులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి వివరాలను సేకరించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పనిచేసి లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

సారూ.. మా పింఛను వచ్చిందా?

● కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న బాధితులు ● అందుబాటులో ఉండని అధికారులు



కార్యాలయంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కోసం ఎదురు చూస్తున్న బాధితులు

కుత్బుల్లాపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : అమ్మా.. మా పింఛన్ వచ్చిందా..? అంటూ గత రెండు సంత్సరాలుగా బాధితులు కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా తమకు మంజూరు చేయడం లేదంటూ ఆందోళన చెందుతున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఇతరాత్ర బాధితులకు పింఛన్లను ఇస్తూ వారి జీవితానికి భరోసా కల్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఆరోగ్యం సహకరించకపోవడంతో ఏమి పని చేయకపోయినా అలాంటి వారికి ప్రభుత్వం నుంచి వస్తున్న పింఛన్‌తో పూట గడుపుతున్నారు. అయితే కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఈ పింఛన్‌లకు సంబంధించిన కార్యాలయాన్ని గ్రౌండ్ ఫ్లోర్‌లోనే నిర్వహిస్తున్నారు. ఇందుకు గానూ ఒక ప్రాజెక్ట్ ఆఫీసర్‌తో పాటు కొంతమంది సిబ్బందిని ప్రభుత్వం నియమించింది. ఇంత వరకు బాగానే ఉంది. కానీ కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన వికలాంగులు, వృద్ధులు, వితంతువులు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా మంజూరు కాకపోవడంతో వారానికోసారి వ్యయప్రయాసలకోర్చి కార్యాలయానికి వచ్చి తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

అయితే సోమవారం పదుల సంఖ్యలో దరఖాస్తుదారులు కార్యాలయానికి రాగా అక్కడ సంబంధిత కార్యాలయంలో ఒక్క అధికారి గానీ, సిబ్బంది గానీ లేకపోవడంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. మధ్యాహ్నం వరకు కార్యాలయంలో కూర్చుని అధికారుల కోసం ఎదురుచూశారు. కార్యాలయంలో ఒక్కరినైనా అందుబాటులో ఉంచితే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కార్యాలయంలో సిబ్బంది ఉండేలా చూడాలని, దరఖాస్తు చేసుకుని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వారికి పింఛను మంజూరు చేయాలని బాధితులు కోరుతున్నారు.



ఖాళీగా దర్శనమిస్తున్న ప్రాజెక్ట్ ఆఫీసర్ కుర్చీ



ఖాళీగా ఉన్న సిబ్బంది కుర్చీలు

రెండేళ్లవుతోంది.. మంజూరు చేయలేదు



ఆరోగ్యం సరిలేకపోవడంతో రెండు సంవత్సరాల క్రితం మా తల్లిదండ్రులు పింఛన్ కోసం దరఖాస్తు చేశారు. ఇప్పటివరకు పింఛన్‌ను మంజూరు చేయలేదు. ఆటోలో ఇక్కడికి వచ్చి ఇంటికి వెళ్లాలంటే సుమారు రూ.80 ఖర్చవుతోంది. పింఛన్ మంజూరు చేస్తే బాగుంటుంది.

- సంజయ్ భూషణ్, వికలాంగుడు, అంబేద్కర్

ఇంకా పింఛన్ రావడంలేదు



వికలాంగుల పింఛన్ కోసం 2023 డిసెంబరులో దరఖాస్తు చేశాను. ఇంకా పింఛన్ రావడంలేదు. పింఛన్ వచ్చిందా అని కార్యాలయానికి వచ్చి అడిగితే రాలేదని, కొంత సమయం పడుతుందని చెబుతున్నారు. సోమవారం ఆఫీస్‌కు వస్తే అధికారులెవరూ లేకపోవడంతో వెనుదిరిగి వెళ్తున్నా.

- శివశంకర్, బాధితుడు, కుత్బుల్లాపూర్

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక సర్వే పారదర్శకంగా ఉండాలి

● కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ నర్సింహ



సమావేశంలో ప్రసంగిస్తున్న డీసీ నర్సింహ

కుత్బుల్లాపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు స్థానికంగా ఉన్న రిసోర్స్ పర్సన్స్, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు ఇతర సిబ్బందితో సర్వే చేయించనున్నారు. ఇందులో భాగంగా సర్వే చేయడం ఎలా..? ఎలా ముందుకెళ్లాలనే విషయంపై సోమవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో హౌజింగ్ ఎస్‌ఈ బాలకృష్ణ, డీఈ రామకృష్ణలతో ఉప కమిషనర్ నర్సింహ శిక్షణ తరగతులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి వివరాలను సేకరించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పని చేసి లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులపై అధికారులతో చర్చిస్తున్న గాజులరామారం డీసీ మల్లారెడ్డి

'ప్రజావాణి'కి 17 ఫిర్యాదులు

కుత్బుల్లాపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 11 ఫిర్యాదులు అందాయని ఉప కమిషనర్ నర్సింహ తెలిపారు. ఇంజనీరింగ్‌కు 3, పారిశుధ్యానికి సంబంధించి 2, పట్టణ ప్రణాళికకు 5, డీఈఓకు ఒక దరఖాస్తు వచ్చిందన్నారు. దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని ప్రజలకు ఆయన హామీనిచ్చారు. అదేవిధంగా గాజులరామారం సర్కిల్‌లో 6 దరఖాస్తులు వచ్చాయని ఉప కమిషనర్ మల్లారెడ్డి తెలియజేశారు. పట్టణ ప్రణాళికా విభాగానికి 3, ఇంజనీరింగ్‌కు 2, విద్యుత్ విభాగానికి 1 ఫిర్యాదు చేశారని, త్వరలోనే పరిష్కరిస్తామని వెల్లడించారు.




బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసీని అందజేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

దుండిగల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో తోడ్పడుతుందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. చింతల్‌కు చెందిన మామిడి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని హన్మంత్‌రెడ్డిని కోరారు. విషయం తెలుసుకున్న హన్మంత్‌రెడ్డి శ్రీనివాస్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవడం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. ఆ ఎల్‌ఓసీని బాధిత కుటుంబ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థిక స్థోమతలేని వారు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకొని, చికిత్స చేయించుకోవాలని తెలపారు.

మరో కార్యక్రమంలో

ప్రజాపాలనలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని రాజీవ్‌గాంధీనగర్‌లో దాదాపు కోటి రూపాయలతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి సోమవారం స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నిబంధనల మేరకు పనులను చేపట్టాలని ఆయన మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ కృష్ణారెడ్డి, సాయిరాజ్, జీవన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.




రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి

డివిజన్ అభివృద్ధే లక్ష్యం

● కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి

దుండిగల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్‌లో ప్రజా సమస్యలే ధ్యేయంగా, అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నానని నిజాంపేట్ కార్పొరేషన్ 18వ డివిజన్ కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలో సాయిఅనురాగ్ కాలనీలో సోమవారం రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని హామీ ఇచ్చారు. రోడ్డు పనుల ప్రారంభంలో కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు, మెంబర్లు, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చర్యలు



ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు

గాజులరామారం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు నేలమట్టం చేశారు. అధికారులు ఒకపక్క కూల్చివేస్తున్నా, కబ్జాదారులు మరోపక్క నిర్మాణాలు చేపట్టడం పరిపాటిగా మారింది. కట్టమైసమ్మ బస్తీలో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నంబరు 342లో అక్రమంగా వెలిసిన నాలుగు గదులను, అలాగే సర్వే నంబరు 307లో మూడు గదులను సోమవారం ఎక్స్‌కవేటర్‌తో కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ కలీమ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

షాపూర్‌నగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని వెంకట్రామ్‌నగర్ 11కేవీ ఫీడర్, రాజీవ్‌గాంధీనగర్ 11కేవీ ఫీడర్‌ల మరమ్మతుల కారణంగా సూరారం, వెంకట్రామ్‌నగర్ ప్రాంతాలతో పాటు మెట్కానిగూడ 11కేవి ఫీడర్ నిర్వహణ పనుల దృష్ట్యా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని ఏఈ ఇఎస్ఆర్. క్రిష్ణ తెలిపారు. విద్యుత్ అంతరాయానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కందివాగు లీకేజీ మరమ్మతులు పూర్తి

● నీటి సరఫరా పునరుద్ధరణ రికార్డు స్థాయిలో 12 గంటల్లోనే

హైదరాబాద్ సిటీ, జనవరి 6(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మహా నగరానికి తాగు నీరు సరఫరా చేసే మంజీ రా వాటర్ సప్లై స్కీమ్ ఫేజ్-1లో కలబ్‌గూర్ నుంచి లింగంపల్లి వరకు గల పీఎస్సీ, ఎంఎస్ పైపులైనుకు ఏర్పడ్డ లీకేజీలకు 5 ప్రాంతాల్లో మరమ్మతులను జలమండలి అధికారులు పూర్తిచేశారు. కందివాగు, ఇస్నాపూర్, బీరంగూడ, అశోక్‌నగర్, బీహెచ్‌ఈఎల్ మెయిన్ గేట్, హుడా కాలనీ చందానగర్ ప్రాంతాల్లో రిపేర్లు పూర్తయ్యాయి. ఈ పనులు



మరమ్మతులు చేస్తున్న జలమండలి సిబ్బంది

చేపట్టడానికి మైక్రో లెవెల్ ప్లానింగ్ అమలు చేశారు. తగిన యంత్రాలు, కార్మికుల సాయంతో జలమండలి అధికారులు, సిబ్బంది రికార్డు స్థాయిలో 12 గంటల్లో పూర్తిచేశారు. కలబ్‌గూర్ నుంచి 'రా వాటర్' కూడా సరఫరా చేయడం ప్రారంభించారు. రాజంపేట్‌లో ఫిల్టరేషన్ తర్వాత అర్ధరాత్రి 2 గంటల సమయంలో పటాన్‌చెరుకు.. అక్కడి నుంచి షట్‌డౌన్ నిర్ణయించిన సమ యం కంటే ముందే.. తెల్లవారుజామున 4 గంటల సమయంలో లింగంపల్లికి సరఫరా చేస్తారు. లీకేజీ మరమ్మతులు రికార్డు స్థాయిలో 12 గంటల్లో పూర్తిచేసి, సరఫరా పునరుద్ధరించిన అధికారులు, సిబ్బందిని ఎండీ అశోక్‌రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాగే కష్టపడి పనిచేయాలని సూచించారు.



క్రీడాకారులతో మాట్లాడుతున్న ఏసీపీ నరసింహారావు

క్రీడలతో జీవిత నైపుణ్యాల అభివృద్ధి

మియాపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సోమవారం తాండ్రకుమార్ మెమోరియల్ టోర్నమెంట్‌ను మియాపూర్ ఏసీపీ నరసింహారావు, ఇన్‌స్పెక్టర్ పాలవెల్లి, హైకోర్టు ఏజీపీ, కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తాండ్ర రమేష్ ముఖ్యఅతిథులుగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు ఆడటం వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఇంతే కాకుం డా జీవిత నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేస్తాయని తెలిపారు. క్రీడాకారుల స్ఫూర్తి జీవితంలో వివిధ దశలను సునాయాసంగా ఎదుర్కోవడానికి, డ్రగ్స్, ఆత్మహత్యలు వంటి చెడు అలవాట్లను నివారించడానికి దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎఐఎఫ్‌డీవై రాష్ట్ర కార్యదర్శి వనం సుధాకర్, ఎఐఎఫ్‌డీవై రాష్ట్ర నాయకులు ఇస్లావత్ దశరథ్‌నాయక్, నాయకులు పల్లె మురళి, కన్వీనర్ శ్రీకాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు.

కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి

మియాపూర్, జనవరి6(ఆంధ్రజ్యోతి): కాలనీలో సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మియాపూర్ ఏఎస్ రాజునగర్, కేకే ఎన్‌క్లేవ్ కాలనీల అసోసియేషన్ సభ్యులు సోమవారం జీహెచ్‌ఎంసీ స్టాడింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఏఏఎస్‌రాజునగర్, కేకేఎన్‌క్లేవ్ కాలనీల అసోసియేషన్ సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారులు, ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరలోనే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు అన్నిరకాల మౌలిక వసతులు కల్పించి ఇబ్బందులు లేకుండా చ ూస్తా మ ని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎస్ రాజునగర్ కాలనీ వాసులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసరావు, వర్మ, ప్రసన్న, నాగరాజు, శివ, విశ్వనాథరాజు, బలరాం, కేకే ఎన్‌క్లేవ్ అసోసియేషన్ సభ్యులు రవి, ప్రసాదరాజు, శ్రీధర్, సోమనాథ్‌దాస్, దుర్గాప్రసాద్, అశ్వినికుమార్, శరత్‌చంద్ర, వెంకట్‌నాయుడు, శ్రీరామ్, ఫణి, ప్రసాద్, నవీన్‌కుమార్, నాగరాజు పాల్గొన్నారు.



కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న కాలనీల అసోసియేషన్ సభ్యులు

అనవసర సిజేరియన్లు వద్దు

● వైద్యులు, కుటుంబ సభ్యులు ఆలోచించాలి
● భర్తల అండతో సాధారణ ప్రసవాలు సులువు
● మామ్ టు బి కార్నివాల్-2025 కార్యక్రమంలో కిమ్స్ గైనకాలజిస్టులు

హైదరాబాద్ సిటీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అవసరం ఉన్నా, లేకపోయినా సిజేరియన్లు చేసేస్తున్నారు. ఇందులో అటు వైద్యుల పాత్ర, ఇటు గర్భిణుల భర్తలు, కుటుంబ సభ్యుల పాత్ర కూడా ఉంటుందని గైనకాలజిస్టులు, హైరిస్క్ ప్రెగ్నెన్సీ నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. గచ్చిబౌలిలోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో మామ్ టు బి కార్నివాల్-2025 అనే కార్యక్రమం నిర్వహించారు. దాదాపు ఆరు నెలల గర్భం ఉన్న 60 మంది మహిళలు, వారి భర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న గైనకాలజిస్టు డా.డి.ఎస్. నిఖితారెడ్డి, డా.కావ్యప్రియ, వజ్రాల డా.సాహితీ బల్మూరి మాట్లాడారు. నొప్పులు భరించలేరన్న భయంతోనో, లోపల బిడ్డ నలిగిపోతుందన్న ఆందోళనతోనో ఎందుకొచ్చిన ఇబ్బందని కొందరు సిజేరియన్ చేయాలని అడుగుతున్నారని వివరించారు. మరికొందరైతే పలానా ముహూర్తానికే తమ బిడ్డ పుట్టాలని కోరుకుంటూ, ఆ సమయానికి పుట్టేలా సిజేరియన్ చేయమని కోరుతున్నారని వివరించారు. మహిళ ఆరోగ్యం దృష్ట్యా చూసినా, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం దృష్ట్యా చూసినా సాధారణ ప్రసవమే మంచిదన్నారు. ఒకవేళ లోపల బిడ్డ అడ్డం తిరిగినా, వేరే వైద్యపరమైన ఇబ్బందులు ఏమైనా ఉన్నా అప్పటికప్పుడు తామే నిర్ణయం తీసుకుని సిజేరియన్ చేస్తామని, వైద్యపరమైన సమస్యలేమీ లేనంతవరకు సాధారణ ప్రసవమే మంచిదని వైద్యులు సూచించారు. గర్భిణులకు భర్తల సాయం కూడా చాలా అవసరమని, మహిళలు గర్భం దాల్చినప్పటినుంచి ప్రసవం, ఆ తర్వాత కూడా భర్త సహాయ సహకారాలు ముఖ్యమన్నారు. గర్భిణులను అనుక్షణం కనిపెట్టుకుని ఉండడంతో పాటు వారికి అన్నిరకాలుగా మద్దతుగా నిలవాలని, వారిలో వచ్చే మార్పులను జాగ్రత్తగా గమనించుకుంటూ అవసరమైనప్పుడు వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పోషకాహారం, చేయాల్సిన వ్యాయామాలు, పిల్లలకు పాలు పట్టే నైపుణ్యాలను వివరించారు.



గచ్చిబౌలి కిమ్స్ కడల్స్‌లో జరిగిన మామ్ టు బి కార్నివాల్-2025 కార్యక్రమంలో గైనకాలజిస్టులు, గర్భిణులు, వారి భర్తలు



జీఎం అశోక్‌కు సమస్యను వివరిస్తున్న కూన శ్రీశైలంగౌడ్

సమస్యలు పరిష్కరించకుంటే చర్యలు తప్పవు

● మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

పేట్‌బషీరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించే ప్రయత్నం చేయడంలో అధికారులు విఫలం అవుతున్నారని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం రంగారెడ్డినగర్ డివిజన్ ఏపీహెచ్‌బీ కాలనీలోని జలమండలి కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఆదర్శనగర్, దేవభూమినగర్, మెట్కానిగూడ, శారదా కాలనీ, కేకేఎం నగర్, రాజీవ్‌గాంధీనగర్, కళావతినగర్, శ్రీవెన్‌ఎన్‌క్లేవ్, చింతల్, జగద్గిరిగుట్ట, సూరారం కాలనీవాసులతో కలిసి ఆయన, లో ప్రెషర్ కారణంగా తాగునీరు సరిగా రావడం లేదని జీఎం అశోక్, డీజీఎంల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తేనే అధికారులకు, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. అధికారులు తాగునీటి సమస్యపై నిర్లక్ష్యం వహిస్తే, తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీకు చెందిన ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.



కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న మదన్‌గౌడ్

కార్మిక హక్కుల పరిరక్షణకు నిరంతర కృషి

షాపూర్‌నగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమమే తన ధ్యేయమని శ్రమశక్తి అవార్డు గ్రహీత, రాష్ట్ర కార్మిక నాయకులు ముద్దాపురం మదన్‌గౌడ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా ఖాజీపల్లిలోని శ్రీరామ క్లోరో కెమ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో జరిగిన ఎన్నికల్లో యూనియన్ విజయం సాధించిన సందర్భంగా సోమవారం పరిశ్రమ వద్ద ఆయన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులు కాలరాసే యాజమాన్యంపై తిరుగులేని పోరాటం చేస్తానని, కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్‌గౌడ్, కార్మిక నాయకులు రాంబాబు, కె.సుభాష్, వేణు, కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ఉన్న హోంగార్డుపై దాడి

● బీఆర్‌ఎస్ కౌన్సిలర్ భర్త తిట్ల పురాణం
● పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



ప్రవీణ్‌రావు

పేట్‌బషీరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో ఉన్న హోంగార్డును బీఆర్‌ఎస్ కౌన్సిలర్ భర్త మద్యంమత్తులో అసభ్య పదజాలంతో దూషించాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొంపల్లి మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ భర్త ధన్నమనేని ప్రవీణ్‌రావు ద్విచక్ర వాహనంపై రాంగ్‌రూట్‌లో వెళుతుండగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హోంగార్డు బల్‌దాస్ బండిని ఫోటో తీశాడు. నా బండినే ఫోటో తీస్తావా? నేను ఎవరో నీకు తెలుసా అంటూ ప్రవీణ్‌రావు దురుసుగా ప్రవర్తించి, నెట్టియగా హోంగార్డును కింద పడ్డాడు. దీంతో హోంగార్డు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రవీణ్‌రావుకు బ్రీతింగ్ టెస్ట్ చేయగా 96 ఎంజీ వచ్చింది. ప్రవీణ్‌రావు విధి నిర్వహణలో ఉన్న హోంగార్డుపై చేయి చేసుకోవడంపై అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వాల్వులకు మరమ్మతులు చేయాలి

పేట్‌బషీరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లోని రాఘవేంద్రకాలనీ ముత్యాలమ్మ అమ్మవారి కమాన్, గోదావరి హోమ్స్ కమాన్ వద్ద నిత్యం ఎక్కడో ఒక చోట వాల్వుల్లో నుంచి తాగునీరు లీకవుతూ, రహదారిపై పారుతోంది. జంట సర్కిళ్ల గాజులరామారం, కుత్బుల్లాపూర్ పరిధిలోని పలు కాలనీల ప్రజలు తాగునీటి సమస్యలపై ప్రతీ సోమవారం జరిగే ప్రజావాణిలో ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ వృథాగా పోతున్న తాగునీరు అరికడితే, మరో కాలనీకి తాగునీరు అందించే అవకాశం ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాల్వులకు మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు.